# సంవత్సరాదికి కాణిపాకంలో పోటెత్తిన భక్తులు



-దర్శనానికి నాలుగైదు గంటలు

4లో

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## సూర్య'ఘర్ పథకానికి సిఎం 'చంద్ర'న్న చేయూత

- కుప్పంలో ఇళ్లపై ఇక 'సౌర విద్యుత్ ' వెలుగులు .. 1000కోట్లతో పైలట్ ప్రాజెక్ట్ !!

4లో

## కొత్త ఆలోచనలతో ముందడుగు

- కలెక్టర్ సుమిత్‌కుమార్

4లో

## విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ బాధలు

- ఫీజులు చెల్లించాల్సిందేనని పలు విద్యాసంస్థలు వేధింపులు

2లో

కొండపై "కంచే" హామీకి

# ఆరునెలలు!

-ఎమ్మెల్యే మాటకోసం బాలాజీనగర్ వాసుల ఎదురుచూపు



(ఫైల్‌ఫోటో)

ప్రభాతవార్త-తిరుపతి:
శేషాచలంకొండల్లో తిరుమలపై స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌వాసుల రక్షణకు కంచే ఏర్పాటు కొండెక్కిందా!?అనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత గత జూన్‌లో తిరుమలకు వచ్చిన ఆరణి శ్రీనివాసులు బాలాజీనగర్‌ను సందర్శించి కృతజ్ఞతలు తెలియజేసే కార్యక్రమం నిర్వహించారు. గత ఏడాది జూన్ 28న ఎమ్మెల్యేగా ఆయన తిరుమలకు వచ్చి వన్యప్రాణుల బారినుండి కాపాడటానికి బాలాజీనగర్‌చుట్టూ కంచే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని, ఇందుకు టిటిడి సహకారం కోరుతానని పలికారు. అయితే అక్కడ కంచే అనే మాట దేవుడెరుగు అన్నట్లు తయారైంది. తిరుమలకొండపై ఏళ్ళతరబడి స్థిరపడిన....పలు రకాలుగా వ్యాపారాలు చేసుకుంటున్న స్థానికులు సుమారు ఐదువేల మందివరకు కాపురముంటున్నారు. ఇక్కడ 2వేలవరకు ఇళ్ళు ఉన్నాయి. ఈ ప్రాంతం శేషాచలంకొండలకు ఆనుకునే ఉండటంతో తరచూ చిరుతపులులు, ఎలుగుబంట్లు, విషసర్పాలు స్థానికులుంటున్న ఇళ్ళవద్దకు వచ్చేస్తున్నాయి. సాధారణంగా చిరుతపులులు తరచూ ఇటుగా వస్తుండటంతో స్థానికులు భయపడుతున్నారు. గత ఏడాది చిరుతపులులు సంచరించి స్థానికులను భయపెట్టాయి. చిరుతల బారినుండి కాపాడటానికి, వన్యప్రాణులు బాలాజీనగర్‌లోకి రాకుండా కంచే ఏర్పాటుచేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చాడు. ఆ హామీ ఇప్పటివరకు నెరవేర్చలేదని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇంతవరకు ఆ హామీగురించి పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. అయితే తిరుమలలో ఏ చిన్న పనిచేయాలన్నా అదీ టిటిడి సహకారంతోనే సాధ్యమవుతుంది. అలాంటిది టిటిడి అధికారులతో ఎమ్మెల్యే కలసి,ఇప్పుడు పాలకమండలికి విన్నవిస్తే గంటల్లో కంచే ఏర్పాటవుతుంది. మరీ మన ఎమ్మెల్యే ఆ హామీని నెరవేర్చేలా చూస్తారా లేదా కొండెక్కిస్తారా?అనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది.

# నిరుపేదల అనారోగ్యం డాక్టర్లకు కనక వర్షం



### ఒక వ్యాధికి ఆరు రకాల మందులు చేయి తాకరు:స్టేత్ ఉపయోగించరు ఊం కొడతారు.మందులు రాస్తారు వ్యాపార రంగంగా మారిన వైద్యం



శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త
సమాజంలో వాతావరణ మార్పుతో రోగాలు రక రకాలుగా శోకుతున్నాయి. నిరుపేదలకు అనారోగ్యం. డాక్టర్లకు కనక వర్షం కురిపిస్తుంది.రోగం వచ్చిన వారికి 'కనిపించే దైవం డాక్టర్లు' అంటారు. అలాంటి వైద్య రంగంలో ఉన్న డాక్టర్లు వ్యాపారస్తులుగా మారారు. వ్యాధి వచ్చిన వారు క్లీనిక్‌కు వెళితే డాక్టర్ల వద్దకు వెళ్ళాలంటే గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. అక్కడ నుంచి చీదరింపులు ప్రారంభమౌతాయి.గేట్ వద్ద ఉన్న అటెండర్లు దయాదాక్షిణ్యాలమ ఈద ఆధారపడాల్సి వస్తుంది.ఇక డాక్టర్ల వద్దకు వెళితే డాక్టర్లు 'ఊం కొడతాము' తప్ప పరీక్షలు చేయము. జ్వరం వస్తే ఆరు రకాల మందులు రాస్తారు. డాక్టర్లు స్టేత్ ఉపయోగించే పరిస్తితే లేదు. ఇక బిపి పరిశీలించే పరిస్థితి లేదు.

**సామాన్యుని పరిస్థితి అగమ్యగోచరం:**

నేడు పొరబాటున నిరుపేదకు జ్వరం కానీ, జలుబు కానీ చేస్తే వెంటనే దగ్గు మొదలౌతుంది. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఆరోగ్య శాఖ చైతన్యం చేయటం మానేసింది.ఇక ప్రభుత్వ దవాఖానాకు వెళితే అక్కడ ప్రభుత్వం నియమించిన డాక్టర్లు నిర్లక్ష్యం అ ం తా ఇంతా కాదు. నెలకు లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటూ రోగుల పట్ల నిర్లక్ష్యం వర్ణించనలవి కాదు.ఇక్కడ ఆపరేషన్ అంటే మత్తు డాక్టర్ చెప్పె మాటలకు భయపడి పరుగులు తీస్తున్నారు. దాంతో నిరుపేదలైనా ప్రైవేటు క్లీనిక్‌లను ఆశ్రయిస్తున్నారు. పూట గడవని నిరుపేదలు కూడా పసిబిడ్డలను తీసుకెళితే ఒక సారికి కనీసం మూడు నుంచి నాలుగువేల రూపాయలు కావాలి. నేడు సోకుతున్న జ్వరాలు, జలుబులు తగ్గటం లేదు.కనీసం దగ్గు వస్తే 15రోజుల పాటు వేధిస్తుంది. కొందరు డాక్టర్లు అయితే వెళ్ళినపుడంతా ఫీజులు వసూలు చేసుకుంటున్నారు. డాక్టర్ దయ కలగాలంటే గంటల పడుతుంది. దాంతో ఆసుపత్రి అంటే ఒక రోజంతా పడిగాపులు పడాల్సి వస్తుంది.పసిబిడ్డలకు అనారోగ్యం చేస్తే వారికి బాగయ్యే వరకు పెద్దలు మంచాన పడుతున్నారు.ముఖ్యంగా కరోనా కాలం నుంచి డాక్టర్లు పేషెంట్లకు 'స్టేత్' పెట్టి పరీక్షించే విధానాలకు స్వస్తి చెప్పారు. ఊం కొడతారు వేలకు వేల రూపాయల మందులు రాస్తున్నారు.

**శ్రీకాళహస్తిలో ఎందురు డాక్టర్లున్నారంటే . . .**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న 20 మంది డాక్టర్లుతో పాటు 40 మంది ప్రైవేటు క్లీనిక్స్‌లు నడుపుతున్నారు.వీరు కాకుండా 30 మంది ఆర్ఎంపి డాక్టర్లున్నారు.వీరిలో క్వాలిఫైడ్ పిజి డాక్టర్లు 14 మంది లీడింగ్‌లో ఉన్నారు.సుమారు 30 మంది ఆర్ఎంపి డాక్టర్లున్నారు. అయితే ఏ క్లినిక్ వద్ద చూసినా ప్రస్తుతం సీజన్‌లో రద్దీగానే కనబడుతున్నారు.ప్రస్తుతం కొత్తగా గ్రామాల్లో కూడా ఆర్ఎంపి డాక్టర్లు క్లీనిక్‌లు పెట్టుకుంటున్నారు.వీరు కాకుండా సుమారు 20 మంది పళ్ళ డాక్టర్లున్నారు. వీధి కొక డెంటల్ ఆసుపత్రి వెలుస్తుంది.

**ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలంటే : ఆపరేషన్లంటే దడే:**

వైద్యవిద్యనభ్యసించే వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం రావటం అంటే ఓ వరంగానే చెప్పవచ్చు. ప్రభుత్వం నుంచి నెలకు లక్షలకు లక్షలు రూపాయలు జీతాలు తీసుకోవచ్చు. స్థానికంగానే ప్రాక్టిసుతో పాటు క్లీనిక్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇక ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్లంటే 'అనస్థిషియా' (మత్తు) డాక్టర్ తీరుతో భయభ్రాంతులౌతున్నారు. ఆయన మాటలకే భయపడి రోగులు ఇతర ప్రాంతాలకు వెళుతున్నారు. సాధారణంగా ఏ ఆసుపత్రిలో అయినా ఆపరేషన్ అంటే ముందుగానే డిక్లరేషన్ తీసుకుంటారు. ఎందుకంటే ఏదైనా జరిగినా తమకు సంబంధం లేదని ముందు జాగ్రత్త. ఏ ఆసుపత్రిలో అయినా ఆపరేషన్ సందర్భంగా ఏది జరిగినా తమకు సంబంధం లేదని.అయితే శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో మత్తు మందు ఇచ్చే డాక్టర్ పేషెంట్‌కే నేను మత్తు మందు ఇస్తాను. అయితే ఏం జరుగుతుందో తెలియదు. అంటూ ముందుగానే చెప్పటంతో పేషెంట్లు పలాయనం చిత్తగిస్తున్నారు.

(రేపటి సంచికలో మందుల మాయాజాలం)

# సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

### జిల్లా ఎస్పీ, కడ పిడితో కలసి పర్యటన ప్రాంతాల పరిశీలన !!



కుప్పం, జనవరి 1 ప్రభాతవార్త
సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను అధికార యంత్రాంగం పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. ఈనెల 5,6,7 తేదీల్లో సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో పర్యటించనున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌తో కలసి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సిఎం పర్యటన ప్రాంతాలతో పాటు ఏర్పాట్లను పరిశీలించారు. ద్రవిడ విశ్వవిద్యాలయంలో నూతన భవనాలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను సిఎం ప్రారంభిస్తారు. నడిమూరు పంచాయతీలో పైలట్ ప్రాజెక్టుగా సోలార్ విద్యుద్దీకరణకు సిఎం శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ద్రవిడ వర్సిటీ, నడిమూరు గ్రామంలో కలెక్టర్ బృందం పరిశీలించింది. అలాగే మున్సిపల్ పరిధి చీగలపల్లిలో ప్రకృతి వ్యవసాయక్షేత్రం ప్రాంతాలతో పాటు హెలిప్యాడ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, డిఎస్పీ పార్థసారథి, రెస్కో ఎండి సోమశేఖర్, సిఐ మల్లేష్ యాదవ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సోమల, జనవరి 1, ప్రభాతవార్త
సోమల సమీపంలోని మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. సోములకు చెందిన గన్న హరీష్(30) అనే యువకుడు నూతన సంవత్సర వేడుకలకు గాను రహదారిపై వెళుతుండగా రాత్రి 11 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో హరీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సోమల పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్వర్ణశోభతో శ్రీచెంగాళమ్మ



సూళ్లూరుపేట, జనవరి 1 ప్రభాతవార్త
నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని సూళ్లూరు పేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి స్వర్ణాభరణ స్వర్ణకవచ కిరీట శోభితురాలై బుధవారం భక్తులకు దర్శన మిచ్చింది. ఉదయం 3 గంటల నుంచి ప్రత్యేక అభిషేకాలు చేసి అలంకరణ అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేలాదిమంది భక్తులు అమ్మణ్ణిని దర్శించుకున్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అమ్మణ్ణిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మణ్ణిని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, ఇతర ప్రముఖులు దర్శించుకున్నారు. దేవస్థానం సహాయ కమిషనర్ బి.ప్రసన్న లక్ష్మి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే పట్టణంలోని శ్రీమద్వేంకట రామ మూర్తి ప్రసన్న వెంకటేశ్వర స్వామి, శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానాలతో పాటు షిరిడీ సాయి మందిరాల్లో, బాలాంజనేయస్వామి దేవస్థానం, ఇతర దేవాలయాల్లో ప్రత్యేకపూజలు జరిగాయి. చర్చిలలో ప్రార్ధనలు నిర్వహించారు. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్ ఇంటి వద్ద పలువురు ప్రముఖులు, ఎమ్మెల్యేలు, అభిమానులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరం కేకు కట్ చేసి ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి అభినందనలు తెలిపారు. కేకులు కట్ చేసి బాణాసంచా కాల్చి నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. స్వామి అయ్యప్ప దేవస్థానం వద్ద టిటిడి బోర్డు మాజీ సభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మండల ప్రజలు నూతన ఆంగ్ల సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో స్వాగతించారు.

# కళ్యాణ వెంకన్న ఆలయం.. పోటెత్తిన భక్తజనం

## నూతన ఆంగ్ల సంవత్సరాదిన దర్శనభాగ్యం



చంద్రగిరి, జనవరి 1 ప్రభాతవార్త:
శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం పోటెత్తిన భక్తజనసందోహం స్వామి వారిని దర్శించుకుని తరించారు. నూతన ఆంగ్ల సంవత్సరాధిని పురస్కరించుకుని బుధవారం వేలాధిగా భక్తులు ఆలయానికి చేరుకుని మ్రొక్కులు తీర్చుకున్నారు. టిటిడి అధికారులు ఆలయాన్ని వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, విద్యుద్దీపకాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెట్స్ రాజ్‌కుమార్, వలిశెట్టి రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్ భక్తుల దర్శనంలో ఎటువంటి ఇబ్బందులుయ తలెత్తకుండా మందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

ఆ స్టేషన్‌కు త్రిబుల్‌స్టార్..

# డబుల్‌స్టార్ అధికారులు కావలెను !!

- కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఖాళీగా సిఐ..ఎస్సైల పోస్టులు !!




కుప్పం, జనవరి 1 ప్రభాతవార్త
సిఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణంలోని అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో త్రిబుల్‌స్టార్, డబుల్ స్టార్ అధికారుల కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. కొత్త అధికారుల నియామకాలు జరగకపోవడంతో ఉన్న ఇన్‌చార్జ్ అధికారులకు రెండురెండు చోట్ల బాధ్యతలు నిర్వహించడం భారంగా మారుతోందనే చెప్పాలి. కుప్పం అర్బన్ సిఐగా జిటి నాయుడు ఈఏడాది జూన్ నెలలో బాధ్యతలు చేపట్టారు. అయితే ఆయన గత నవంబర్ నెలలోనే అనంతపురం డిఐజి కార్యాలయానికి విఆర్‌పై బదిలీ అయ్యారు. అప్పటినుంచి దాదాపు రెండు నెలల కాలం ముగుస్తున్నా అర్బన్ సిఐ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో కుప్పం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ అర్బన్ ఇన్‌చార్జ్ సిఐగా సైతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక కుప్పం అర్బన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోనే రెండు ఎస్సైల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెండో ఎస్సై పోస్టు చాలాకాల ంగా ఖాళీగానే ఉంది. మొదటి ఎస్సైగా పనిచేసిన ప్రవీణ్ వేరేచోటికి బదిలీ కావడంతో ఆ కుర్చీ సైతం ఖాళీ అయింది. దీంతో గుడుపల్లె ఎస్సై శ్రీనివాసులు కుప్పం ఇన్‌చార్జ్ ఎస్సైగా వ్యవహరిస్తున్నారు. ప్రధాన కేంద్రమైన కుప్పం పోలీస్‌స్టేషన్‌లోనే మూడు ఖాళీలు ఏర్పడ్డాయి. రూరల్ సిఐ, గుడుపల్లె ఎస్సైలకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు సమర్థవంతంగా పనిచేస్తున్నా రెండుచోట్ల బాధ్యతలు నిర్వహించడం కొంత భారంగానే భావించాలి. మరో పక్క ఇటీవలి కాలంలో కుప్పం పట్టణంలో చోరీలు వరుసగా జరుగుతుండడం ప్రజలను కొంత ఆందోళనకు గురిచేస్తోంది. గత పది రోజుల క్రితం వరుసగా పట్టణంలోని ప్యాలస్ ఎక్స్‌టెన్షన్, పాతపేట, కమతమూరు రోడ్లలో గుర్తు తెలియని దుండగులు చోరీలకు పాల్పడ్డారు. దీనిపై బాధితులకు పోలీసులకు సైతం ఫిర్యాదులు చేశారు. కుప్పం నియోజకవర్గం అటు కర్ణాటక, ఇటు తమిళనాడు రాష్ట్రాలకు సమీపదూరంలోనే ఉండడంతో ఇక్కడ బయటివ్యక్తుల రాకపోకలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ గట్టి నిఘా సైతం అవసరం. శాంతిభద్రతల కారణాల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కుప్పం అర్బన్ పిఎస్‌కు సిఐను, ఖాళీగా ఉన్న రెండు ఎస్సై పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. మరి జిల్లా ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.





# పట్టీల కోసం యువత పట్టీలు

## కొత్త శానంబట్లలో జల్లికట్టు ..పోటెత్తిన జనసందోహం .. పలువురికి గాయాలు



చంద్రగిరి, జనవరి 1 ప్రభాతవార్త:
పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత పట్లీలు కొడుతూ గాయాల పాలయ్యారు. మండల పరిధిలోని కొత్త శానంబట్లలో బుధవారం జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. కొత్త శానంబట్లలో జనవరి ఫస్ట్ రోజున ఏటా జల్లికట్టు (పశువుల పండుగ) నిర్వహించడం సంప్ర దాయంగా వస్తున్నది. ఇందులో భాగంగా జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగలో ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు పూజలు జరిపించి వాటిలోని ఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమే లక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఒక చెక్కతో అందంగా మలచబడిన పట్టీకి తమ అభిమాన హీరోల ఫోటోలను అతికించి, పాడిరైతు తన ఎద్దు కొమ్ములకు కట్టి జనంలోకి వదలిపెట్టాడు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత్త_లను నిలువరించి పట్టీని సొంతం చేసుకునేందుకే బరితెగించి యుద్దమే చేశారు. ఈ క్రమంలో పలువురు తీవ్రగాయాలపాలయ్యారు. వీరిలో ఇకరి పరిస్థితి విషమంగా వున్నది. జల్లికట్టు సంబరాలను నిలువరించేందుకు కొంత మంది గ్రామస్థులు, సిఐ సుబ్బరామిరెడ్డి చేసిన హెచ్చరికలను కాలదన్నిన కొంత మంది పట్టుబట్టి జల్లికట్టు నిర్వహించారు.

## ఎకో టూరిజం పార్కులో పర్యాటకుల సందడి

రామకుప్పం, జనవరి 1 ప్రభాతవార్త



మండలంలోని ననియాల ఎకో టూరిజం పార్కు బుధవారం పర్యాటకులు సందడి చేశారు. ఆంగ్ల నూతన ఏడాది సందర్భంగా పర్యాటకులు ఇక్కడకు అధిక సంఖ్యలో విచ్చేశారు. శిక్షణ పొందిన ఏనుగులు జయంత్, గణేష్‌లను చూసేందుకు ఉత్సాహం చూపారు. పిల్లలు, యువత ఆటస్థలాల్లో సందడిగా కన్పించారుఅలాగే మండలంలోని పలు ఆలయిఆల్లో ప్రజలు విశేష పూజలు చేపట్టారు. ఆలయాల నిర్వాహకులు అన్నదాన కార క్రమాలు జరిపారు.

## బిజెపి మండల అధ్యక్షుడి నియామకం రద్దు చేయాలి

పెద్దపంజాణి, జనవరి 1 ప్రభాతవార్త



బిజెపి మండల నూతన అధ్యక్షుడి నియామకంను రద్దు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపంజాణిలోని మారెమ్మ ఆలయం వద్ద వారు సమావేశం నిర్వహించారు. మండలంలోని క్రియాశీలక సభ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు, పూర్వ కమిటీ సభ్యులు, సీనియర్ నేతలకు ఎలాంటి సమాచారం ఇవ్వక నియంతృత్వ ధోరణిలో పార్టీ సిద్ధాంతాలను తుంగలో తొకి 2 అధ్యక్షుడ్ని ఎంపిక చేశారన్నారు. ఈ ఎన్నికల చెల్లదని రద్దు చేయాలని తీర్మానించారు. ఈ విషయంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలికి సైతం ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో నేతలు వెంకటరమణ, శ్రీనివాస్‌యాదవ్, వెంకటరామిరెడ్డి, బాషా, దేరింగుల సుబ్రమణ్యం, బాలసుబ్రమణ్యం, తోటి వెంకటరమణ, పాండురంగాచారిఅ, కుమార్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజలకంఠేశ్వరాలయంలో విశేష పూజలు

పెద్దపంజాణి, జనవరి 1 ప్రభాతవార్త



మండలంలోని కోగిలేరు అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ జలకంఠేశ్వరాలయంలో బుధవారం ఆంగ్లనూతన ఏడాది సందర్భంగా విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానంచేపట్టారు.సాయంత్రందాకా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పాలసముద్రం, జనవరి 1 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలంలో నూతన సంవత్స వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి మంగళవారం రాత్రి నుండే ప్రజలు పక్కాగా ఏర్పాట్లు చేసుకున్నారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని పెద్ద ఎత్తున ప్రజలు బుధవారం ఆలయాల్లోని వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల వైకాపా అధ్యక్షులు తులసీయాదవ్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకలు

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:



పాత సంవత్సరానికి విడ్కోలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పుకుంటూ నూతన సంవత్సర వేడుకలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుండి బుధవారం వరకు ప్రజలు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. మంగళవారం రాత్రి 11 గంటల నుండి యువత, పెద్దలు రోడ్లపై వచ్చి ఉత్సాహంగా పలు కార్యక్రమాలు నిర్వహించుకుని కొత్త సంవత్సరానికి స్వాగత ఏర్పాట్లు చేశారు. సరిగ్గా 12 గంటలకు చిత్తూరు నగర పరిధిలోని పలు జంక్షన్లలో కేక్ కట్ చేసి యువత నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. చిత్తూరులో నూతన సంవంత్సరం పురస్కరించుకుని మంగళవారం రాత్రి బజా రువీధి, చర్చివీధి ప్రజలతో క్రిక్కిరిసాయి. దుకాణాల్లో మంగళవారం రాత్రి పెద్ద ఎత్తున వ్యాపారాలు జరి గాయి.అలాగేమంగళవారం రాత్రి నుండి మద్యం దుకాణాల్లో మద్యం భారీ ఎత్తున అమ్మకాలు జరిగాయి.

**ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుకు శుభాకాంక్షల వెల్లువ**

చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, అధికారులు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడును కలిసి బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ అముద, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, డిప్యుటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ తదితరులు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడును కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రెస్‌క్లబ్ 2025 సంవత్సర డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:



చిత్తూరు ప్రెస్‌క్లబ్ రూపొందించిన 2025 డైరీని బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను పౌర సమాచార శాఖ డిప్యుటీ డైరెక్టర్ పద్మజతో కలిసి ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి తాము సిద్ధం చేసి కలిశారు. ఈ మేరకు డైరీ ఆవిష్కరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు చేపట్టే అన్ని పనులు సుభప్రదం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌బాబు, కాళేశ్వర్‌రెడ్డిలు, జిల్లా యుడబ్ల్యుజె అధ్యక్షులు లోకనాథం, ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు పవన్‌కుమార్, శివప్రసాద్, అనిల్, రామకృష్ణ, చంద్రప్రకాష్, శివ, పాత్రికేయులు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డిలను కలిసి ప్రెస్‌క్లబ్ రూపొందించిన నూతన సంవత్సర డైరీని ఆవిష్కరింపజేసి వారికి డైరీలను అందించారు.

## 2025 సంవత్సరంలో రెట్టింపు అభివృద్ధి :ఎమ్మెల్యే థామస్

గంగాధర నెల్లూరు, జనవరి 1 ప్రభాతవార్త:



నియోజకవర్గ కేంద్రమైన గంగాధర నెల్లూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నూతన సంవత్సర వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వి.థామస్ పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి అల్లి ఎల్లమ్మ గ్రామ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజకవర్గంలో అభివృద్ధిని రెట్టింపు చేస్తానని, ఇప్పటికే సిసి రోడ్లు గోకులం షెడ్లు పెన్షన్ పెంపు లాంటివి చేపట్టామని ఇంకను అన్ని సంబందిత అధికారులచే గ్రామాలలోని సమస్యలను గుర్తించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నియోజకవర్గంలోని అన్నిమండలాల అధికారులు నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్ జైశంకర్ నాయుడు నయకులు దేవసుందరం వెంకటేష్ శ్రీధర్ యాదవ్ జ్యోతియాదవ్ హరీష్ యాదవ్ గుండయ్య కోదండ రెడ్డి మోహన్ నాయుడు అశోక్ నాయుడు, ప్రకాష్ నాయుడు ఢిల్లీ నాయుడు ప్రభాకర్ నాయుడు పలువురు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గోలో అధికంగా వసూళ్లు

పుంగనూరు, జనవరి 1, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్గో సర్వీస్ సెంటర్లో ఓ వ్యక్తి తిరుపతి కు పార్సల్ చేయగా. జీఎస్టీతో కలిపి 77 రూపాయల రసీదు ఇచ్చి 13 రూపాయలు అదనంగా వసూలు చేశారు. 13 రూపాయలు ఎందుకు అదనంగా ఇవ్వాలని అడగగా, ఆర్టీసీ సిబ్బందికు డ్రైవర్లకు మేము మామూలు ఇవ్వాలని దబాయించిన కార్గో సెంటర్ నిర్వాహకుని ఆహారంపై ఆర్టీసీ డిఎం సుధాకరయ్యకు ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ డిపోలో కార్గో ఏజెంట్ అధికంగా అమోంటు వసూలు చేస్తున్నారని వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశించినట్లు డిపో మేనేజర్ మీడియా సమావేశంలో తెలిపారు. ప్రజలు కార్గో సేవలలో చేసే పార్సెల్‌కు ఎలాంటి అదనపు చెల్లించరాదని అన్నారు. కార్గో పార్సెల్ సర్వీస్ ఏజెంట్ పై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.

## గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు

కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త:



నూతన సంవత్సరాది సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈమేరకు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఆలయ పునర్నిర్మాణదాత ఐకా రవి, చుడా ఛైర్మన్ కఠారి హేమలత, సినీ నటుడు శ్రీనివాసరెడ్డి, కుటుంబసమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట సూపరెండెంట్‌లు కోదండపాణి,శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు చిట్టిబాబు, బాలాజినాయుడులతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లెలో ఘనంగా సంవత్సరాది వేడుకలు

తవణంపల్లె, జనవరి 1 ప్రభాతవార్త:

ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలను సోమవారం మండల ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటలకు పలు గ్రామాలలో యువకులు కేక్‌లు కట్‌చేసి బాణాసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున కేరింతలు కొడుతూ 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇదిలా వుండగా నూతన సంవత్సరాది సందర్భంగా మండలంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి గ్రామంలోనూ భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుండి రాత్రి వరకు చినా న్న పెద్దా తేడా లేకుండా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటా మిఠాయిలు పంచుతూ నూతన సంవత్సరాది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## మానవత్వం చాటుకున్న పలమనేరు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు

పలమనేరు,జనవరి 1,ప్రభాతవార్త:



అనాధ శవానికి దహన సంస్కారాలు చేపట్టి పలమనేరు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు వారి మానవత్వాని చాటుకున్నారు.పలమనేరు పట్టణంలోని పెట్రోల్ బంక్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడంతో స్థానికుల గుర్తించి పలమనేరు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆ మృతుడు అనాధ కావడంతో హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు శివ,శక్తి,నాగేంద్ర,నరేంద్రల సహాయంతో స్థానిక గాంధీనగర్ స్మశాన వాటికలో మృతదేహానికి దహన సంస్కారాలు చేపట్టారు.

## కర్నాటక మద్యం పట్టివేత -ఒకరి అరెస్టు

పలమనేరు,జనవరి 1,ప్రభాతవార్త:



కర్నాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని బైరెడ్డిపల్లె ఎస్ఐ పరశురాముడు బుధవారం అరెస్టు చేశారు.ఎస్ఐ కథనం మేరకు..మండలంలోని తీర్థం సమీపంలో వాహనాలు తనిఖీ చేపడుతున్న క్రమంలో గంగవరం మండలానికి చెందిన బాలసుబ్రమణ్యం(35) ద్విచక్రవాహనాన్ని తనిఖీ చేపట్టగా అందులో సుమారు 44 లీటర్లు గల 480 కర్నాటక మద్యం ప్యాకెట్లు గుర్తించామని తెలిపారు.ఈ మేరకు బాలసుబ్రమణ్యంను అరెస్టు చేసి 44లీటర్ల కర్నాటక మద్యం,ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండుకు తరలించామని తెలిపారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన మండల టీడీపీ నాయకులు

వెదురుకుప్పం, జనవరి 1 ప్రభాతవార్త :



గంగాధర నెల్లూరు నియోజకవర్గం శాసన సభ సభ్యులు రాష్ట్ర విప్ డాక్టర్ వియం.థామస్‌ను మండల తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జీ మోహన్ మురళి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆంగ్లనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం కేంద్రమైన గంగాధర నెల్లూరులో బుధవారం ఎమ్మెల్యేను కలిసి దుశాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుకాంక్షలు తెలిపారు. అలాగే రాత పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల నూతన ఏడాది వేడుకలు.. ఆలయాలు కిటకిట

కుప్పం,జనవరి 1 ప్రభాతవార్త



ఆంగ్లనూతన సంవత్సరాది వేడుకలను ప్రజలు కుప్పంలో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ పరిధి. లోని లక్ష్మీపురం శ్రీ వరదరాజస్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అలాగే స్థానిక గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయం సైతం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల తాకిడితో కన్పించింది. అలాగే కుప్పం పట్టణంలోని వివిధ ఆలయాలతో పాటు గుడుపల్లె మండలం మల్లప్ప కొండ శ్రీ మల్లేశ్వరాలయం, కం గుంది దుర్గంపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వరాలయం, శ్రీ బేటరాయస్వామి ఆలయం, నూలుకుంట కొండపై ఉన్న ఆలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు చేపట్టా రు. కుప్పం సమీపంలోని కోటిలింగాల ఆలయం సైతం నూతన ఏడాది సందర్భంగా ప్రజలు, సందర్శ నకులతో కిటకిటలాడింది. మల్లప్పకొండకు కుప్పం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిపారు.

**శాంతిపురం :** మండలంలో ఆంగ్లనూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శాంతిపురంలోని శివాలయం, రాళ్లబూదుగూరు శ్రీ కోదండరామస్వామి ఆలయం, వెంకటేశ్వరాలయం, అబకలదొడ్డి శివాలయం, తుమ్మిశి, బోయనపల్లి, ఎంకెపురం శివాలయాలతో పాటు వివిధ ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, నిర్వహించారు.

## వైకాపా నూతన సంవత్సర కేలండర్లు ఆవిష్కరణ

కుప్పం, జనవరి 1 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నూతన సంవత్సర కేలండర్లను బుధవారం కుప్పంలోని ఎమ్మెల్సీ భరత్ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వైకాపా వన్నియకులక్షత్రియ విభాగం అధ్యక్షుడు హెచ్ఎం శ్రీను మురుగేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఏడాదిలో ప్రజలకు శుభాలు కలగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ వనిత శ్రీను, సర్పంచులు కుమారస్వామి, మురుగేష్, ఎంపిటిసి కంగుంది కుమార్, వైకాపా నేతలు ఈశ్వర్, వసనాడు మాణిక్యం, మురళి, ఎల్ఐసి నరసింహులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చౌడేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారు జామున చౌడేపల్లిలో చోటు చేసుకొంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు... మండలంలోని దిగువపల్లి పంచాయతీ అప్పినేపల్లికి చెందిన రాజప్ప(45) వ్యవసాయ కూలీగా జీవిస్తున్నాడు. బుధవారం తెల్లవారు జామున 2గంటలకు బోయకొండ-మదనపల్లి మార్గంలోని పక్షిరాజపురం వద్ద రాజప్ప రోడ్డు దాటు తుండగా గుర్తు తెలియన వాహనం ఢీకొన్నది. ఈప్రమాదంలో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న పోలీసులు సంఘనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆంగ్లసంవత్సరాదితో కిటకిటలాడిన దేవాలయాలు

చౌడేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త



నూతన ఆంగ్లసంవత్సర వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం, స్థానిక మృత్యుంజయేశ్వ రాలయం, చౌడేశ్వరీ, కమలాంజనేయస్వామి, రాజనాల బండ ప్రసన్న ఆంజనేయస్వామి, పందిళ్ళపల్లి, శెట్టిపేట వినాయకస్వామి, పుదిపట్ల పంచలింగాలు, వైష్ణవీదేవి, లద్దిగం నీలకంఠేశ్వరస్వామి, తదితర ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

## కోడిపందెం స్థావరంపై పోలీసుల దాడి

-ఇద్దరిపై కేసు నమోదు

చౌడేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త



కోడిపందెం స్థావరంపై పోలీసులు దాడి చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు...మండలంలోని దిగువపల్లి పంచాయతీ మోట్లపల్లి సమీపంలోని గుట్టలో కోడి పెందెం ఆడుతున్నట్లు సమాచారమొచ్చింది. వెంటనే సంఘటనా స్థలానికి వెళ్ళి దాడి చేసారు. ఈ దాడిలో పెద్దూరుకు చెందిన గంగిరెడ్డి, వెంకట్రమణలను అదుపులోకి తీసుకోగా మరి కొందరు పరారయ్యారు. ఇద్దరి నుంచి ఒక పందెం కోడి, రూ. 3వేలు స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కోడిపందేలు, పేకాట వంటి జూదాలకు వెళితే చట్టపరమైన శిక్షలుంటాయని ఆయన హెచ్చరించాడు. ఈ దాడిలో పోలీసులు కిరణ్, మునిరాజ, సిబ్బంది

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కార్వేటినగరం,జనవరి 1 ప్రభాతవార్త:



నూతన సంవత్సరంను పురస్కరించుకొని కార్వేటి నగరం మండలంలోని ఆలయాలకు భక్తులు బుధవారం అధికసంఖ్యలో పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులయ్యారు.తిరుమల-తిరుపతి దేవస్థానం ఆధీనంలో నిర్వహిస్తున్న శ్రీరుక్మిణీసత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో తెల్లవారిజామున నుండి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు కిటకిటలాడారు.అలాగే కార్వేటినగరంలోని గ్రామదేవతయిన శ్రీబంగారమ్మ,ఉమాతంగమేశ్వర,కొమరగిరి గుట్టపై వెలసియున్న శ్రీవళ్ళి దేవయాని సమేత సుబ్రమణ్యంస్వామి,కాళీవిశ్వేశ్వరాలయం,సుద్దగుంటకు సమీపంలోనిశ్రీశిష్టాసౌందర్యవల్లిసమేత సదాశివేశ్వరాలయం,బాటగంగమ్మఆలయం ,కొళ్ళాపురి యమ్మ, రాజబంధువుల వీధిలో వెలసియున్న రాజరాజేశ్వరిఆలయం, సాయిబాబా, కంచి కామాక్షిమ్మ, సురేంద్రనగరంలోనిప్రసన్నవెంకటేశ్వరాలయం,ఆలత్తూరులోనివరదవెంకటేశ్వరస్వామి,కోదండరాముల ఆలయాలకు తెల్లవారిజామున నుండి రాత్రి వరకు భక్తులు నిరవధికంగా స్వామివార్లను దర్శించు కున్నారు.

## కళ్యాణ వెంకన్నకు ఘనంగా పూజలు

పుంగనూరు, జనవరి 1, ప్రభాతవార్త



ఆంగ్ల నూతన ఏడాది సందర్భంగా పట్టణంలోని శ్రీ కళ్యాణ వేంకటరమణ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బుధవారం వేకువ జామునే అర్చకులు శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి పూజాది కైంకర్యాలను నిర్వహించారు. భక్తుల దర్శనార్థం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను అలంకరించి అద్దాల మండపంలో కొలువు తీర్చారు. భక్తులు విశేష సంఖ్యలో శ్రీవారిని దర్శించుకున్నారు.

## కిక్కిరిసిన అయ్యప్ప స్వామి ఆలయం

సదుం, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని ఎర్రతి వారి పల్లె అయ్యప్పస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం మండకోడిగా ఉన్న భక్తులు రాక 10 గంటల తర్వాత ఊపందుకుంది. సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు అయ్యప్ప స్వామి దర్శించుకుని పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని ఆలయ ధర్మకర్త పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన తనయుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు నిరంతరాయంగా అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు జరగకుండా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, అదేవిధంగా పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి లు పరిశీలించారు. చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి పలువురు ఎంపీపీలు జడ్పిటిసిలు అధికారులు ఎమ్మెల్యేని ఎంపీ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సదంలోని సాయిబాబా ఆలయం, కొత్తపల్లిలోని వెంకటేశ్వర స్వామి పాదాలు, బూరగ మంద లోనే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చెరుకువారిపల్లె శివాలయం, నడిగడ్డ మతుకువారిపల్లె మల్లికార్జున స్వామి ఆలయం, భాస్కర్ రెడ్డి కాలనీలోనే శ్రీ కన్నుమూల వినాయక ఆలయాలలో ఉదయం నుంచి భక్తులు పూజలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సోమల, జనవరి 1, ప్రభాతవార్త



సోమల సమీపంలోని మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. సోములకు చెందిన గన్న హరీష్(30) అనే యువకుడు నూతన సంవత్సర వేడుకలకు గాను రహదారిపై వెళుతుండగా రాత్రి 11 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో హరీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సోమల పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బాధలు

- ఫీజులు చెల్లించాల్సిందేనని పలు విద్యాసంస్థలు వేధింపులు
- పరీక్షలు ప్రారంభమైనా విద్యార్థులకు ఇవ్వని హాల్‌టికెట్లు

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:

గత ప్రభుత్వంలో విద్యార్థుల చదువు కోసం ఇటు అమ్మఒడి నుండి అటు పై స్థాయి చదివే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు జమ కావడంతో ఐదేళ్లపాటు సాఫీగా సాగిన విద్యార్థుల చదువులు ప్రస్తుతం కష్టాల్లో పడ్డాయి. రాష్ట్రంలో ఆరు నెలల క్రితం ప్రభుత్వం మారినప్పటికీ విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లిస్తామని చెప్పడంతో విద్యాసంస్థల అధినేతలు ఊపిరి పీల్చుకున్నాయి. అయితే ఈ ఆరు నెలలుగా ఏ ఒక్క కళాశాలకు విద్యార్థులకు సంబంధించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ మొత్తం జమ కాకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు తమ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఫీజులు చెల్లిస్తేనే ఈ సారి పరీక్షలకు హాజరు పరుస్తామని లేకుంటే హాల్‌టిక్కెట్లు సైతం ఇవ్వమని విద్యాసంస్థల యాజమానులు విద్యార్థులకు స్పష్టం చేస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులు తమ కళాశాలల ఫీజులు సత్వరం చెల్లించాలని వారి తల్లిదండ్రులుఎపై ఒత్తిడి పెంచుతుండటంతో వారికి ఏం చేయాలో పాలుపోలేని పరిస్థితి నెలకొంది. రెండేళ్ళ క్రితం అప్పటి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ సకాలంలో జమ చేస్తుండటంతో విద్యాసంస్థల యాజమానులు తమ కళాశాలల్లో ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం వుండదని, ప్రభుత్వం మీ ఖాతాల్లో ఫీజు రీఎంబర్స్‌మెంటు జమ చేసే మొత్తంను మాత్రం తమకు చెల్లిస్తే చాలని అప్పటి వరకు తాము విద్యార్థులను ఫీజులని వేధించమని మాట ఇచ్చి తమ కళాశాలల్లో చేర్చుకున్నాయి. ఏదేని మూడేళ్ళ కోర్సులో చేరిన ఒక విద్యార్థికి మొదటి ఏడాది అప్పటి ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంటు మొత్తం జమ చేయడంతో రెండవ, మూడవ ఏడాది సైతం ఇదే తరహా ఫీజు రీఎంబర్స్‌మెంట్ వుంటుందని తల్లిదండ్రులు సంబరపడ్డారు. అయితే ఆరు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ ఫీజు రీఎంబర్స్‌మెంటు మొత్తాలను చెల్లించడంపై పరిశీలిస్తున్నామని, గత ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్ మొత్తంను విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేదని, తాము ఈ పద్ధతిని మార్చి విద్యార్థి చదువుతున్న కళాశాల యాజమాన్యంకే చెల్లించేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. అయితే కళాశాల యాజమాన్యాలకు గత రెండేళ్ళుగా విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీఎంబర్స్‌మెంటు మొత్తలు విడుదల కాకపోవడంతో విద్యాసంస్థల యాజమానులు నోర్లు బాదుకొంటునాన్నయి. ఒక కళాశాల నిర్వహణ చేయాలంటే విద్యా సంస్థల యాజమానులకు కత్తిమీద సాము లాంటిది. కళాశాలల్లో విద్యార్థులకు బోధించే లెక్చరర్లు, ట్యూటర్స్, సిబ్బందికి జీతాలతో పాటు కళాశాల ప్రైవేటు భవనాల్లో వుంటే వాటికి అద్దెలు, ఇతరత్రా ఖర్చులు తడిసి మోపుడు అవుతుంది. విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంటు మొత్తాలు ఒక్కసారిగా విడుదల చేస్తే ఆ మేరకు ఒకేసారి విద్యాసంస్థలకు పెద్దమొత్తంలో నిధులు సమకూరుతాయి. ఈ మొత్తాలను విద్యాసంస్థల నిర్వహణతో పాటు లెక్చరర్లు, ట్యూటర్ల జీతాలకు యాజమాన్యాలు వినియోగించుకొనేవి. అయితే ప్రస్తుత పరిస్థితి మారడంతో ప్రభుత్వం నుండి ఫీజు రీఎంబర్స్‌మెంట్‌కు సంబంధించిన మొత్తాలు ఎప్పుడు జమ అవుతాయోనని కళాశాలల యాజమాన్యాలు సైతం ఆశగా ఎదురు చూస్తున్నాయి. అయితే అప్పటి వరకు ఆగలేని అత్యధిక కళాశాలల యాజమాన్యాలు ఒకవేళ ఫీజు రీఎంబర్స్‌మెంట్ మొత్తం ప్రభుత్వం విడుదల చేస్తే ఆ మొత్తం విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని, ప్రభుత్వం విడుదల చేసినప్పుడు ఫీజు రీఎంబర్స్‌మెంట్ మొత్తాలను మీరే తీసుకోవవాలని తమకు మాత్రం ఇప్పటికప్పుడు ఫీజులు చెల్లించకుంటే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం వుంటుందని హెచ్చరిస్తున్నాయి. కళాశాల యాజమాన్యాల హెచ్చరికలతో కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం విడుదల చేసినపుడు ఫీజు రీఎంబర్స్‌మెంట్ మొత్తాలు తమ బ్యాంకు ఖాతాలకే జమ అయ్యే అవకాశం వుండటంతో కొంతమంది తల్లిదండ్రులు ఎలాగైనా అప్పులు చేసి కళాశాలలకు ఫీజులు చెల్లించేస్తున్నాయి. అయితే అత్యధిక తల్లిదండ్రులు కళాశాలల ఫీజులు పెద్ద మొత్తాలుగా వుండటంతో అంత పెద్ద మొత్తం అప్పు పుట్టకపోవడంతో కళాశాలలకు చెల్లించని పరిస్థితులు నెలకొన్నాయి. జనవరి ప్రారంభం కావడంతో ఇప్పటికే కొన్ని ఒకేషనల్ కోర్సులకు సంబంధించి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. ఈ కళాశాలల యాజమానులు ఇప్పటికే ఫీజులు చెల్లించలేదని గత మూడు, నాలుగు నెలలుగా విద్యార్థులను కళాశాలల నుండి తరిమివేశారు. ఫీజులు చెల్లించి కళాశాలలకు హాజరు కావాలని వారి తల్లిదండ్రులతో స్పష్టం చేశారు. ఇప్పటికిప్పుడు అంత మొత్తం సర్దుబాటు చేయలేని విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థులను కళాశాలలకు పంపకుండా ఇంటి వద్దే వుంచుకున్నారు. ఇప్పుడు మళ్ళీ పరీక్షలు ప్రారంభం కానుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాలల యాజమాన్యాలు 70 శాతం ఫీజు చెల్లించైనా పరీక్షలకు విద్యార్థులను హాజరు పరచాలని సమాచారం అందిస్తున్నారు. అయితే నాలుగు నెలలుగా కళాశాల మొఖం చూడని విద్యార్థులు ఏమి చదవకుండా పరీక్షలకు హాజరైతే పరీక్షల్లో తప్పుతారని, అప్పులు చేసి కళాశాలల ఫీజు చెల్లించినా ఫలితం వుండదని అప్పులు చేసి కళాశాలల ఫీజులు చెల్లించడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తే అత్యధిక విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం నుండి బయటపడే అవకాశాలు వున్నాయి.

# వాడ వాడల్లో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు





శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో ఆంగ్లసంవత్సరాది సందర్భంగా బుధవారం సంబరాలు చోటు చేసుకున్నాయి.ఆంగ్ల సంవత్సరాది వేడుకలు నాయకుల ఇళ్ళ వద్ద సందడి చోటు చేసుకుంది. ఓ వైపు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్వగ్రామం ఊరందూరులో వారి తల్లి బొజ్జల బృందమ్మకు వివిధ వర్గాల వారు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్, జనసేన నాయకురాలు వినూతకోట ఇళ్ళ వద్ద, సంతమైదానంలో బిజెపి నాయకుడు కోలా అనంద్ ఇంటి వద్ద సంబరాలు మిన్నుముట్టాయి.కాగా వైకాపా కార్యాలయం వద్ద మాజీశాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంటి వద్ద నిరాడంబరంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పాశ్చాత్య మోజులో యువత: కట్టడిలో పోలీసులు:

జనం పాశ్చాత్య మోజులో మునిగి తేలుతున్నారు. అయితే ఈ ఏడాది పోలీసులు పూర్తిగా కట్టడి చేసారు.మంగళవారం రాత్రి పది గంటల నుంచే గస్తీ ముమ్మరం చేసారు. ముఖ్యంగా పట్టణంలోని రామసేతు వంతెనల మీద, స్వర్ణముఖి ఆనకట్టల మీద సంబరాలను నిషేధించారు. డివిజన్‌లోని పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసారు.సిఐలు డి.గోపి,రవి,వెంకటేశ్వర్లు, తిమ్మయ్యల సారధ్యంలో చక్కగా బందోబస్తు ఏర్పాటు చేసారు. ఎక్కడ యువత మితిమీరి వ్యవహారించకుండా బందోబస్తు తీసుకున్నారు. డివైయస్‌పి నరసింహామూర్తి స్వతహాగా పలు చోట్ల పర్యవేక్షించారు.

కాగా కూటమి పార్టీ నాయకుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర సంబరాలు మిన్నుముట్టాయి. అయితే ఈ ఏడాది నూతన సంవత్సరాది వేడుకల సందర్భంగా రాత్రి పది గంటల తరువాత

**నాయకుల ఇళ్ళ వద్ద సందడే సందడి**

పోలీసులు ఆకతాయిల ఆట కట్టించటానికి సమర్థవంతంగా కృషి చేసారు. ఈ నేపధ్యంలో అర్బన్ సిఐ డి.గోపి సమర్థవంతంగా కంటి చూపుతో కట్టడి చేసారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అందుబాటులో లేనందువల్ల గ్రామంలో వారి మాతృమూర్తి కి వివిధ శాఖలకు చెందిన అధికారులు,పార్టీ నాయకులు, అభిమానులు ఆయనను కలసి ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. కాగా మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు ఇంటి వద్ద అభిమానులు, అనుయాయుల కోలాహలం కనబడింది. ఇక్కడ మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు నారాయణ,యువకులు ఆయనచేత కేకులు కట్ చేయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఎం.నారాయణ యాదవ్, వివిధ సంఘాల నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యాయసంఘాలు,పలువురు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. . నియోజకవర్గంలోని నాయకులు ఆయన్ను కలసి సన్మానాల్లో ముంచెత్తారు కాగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ ఇంటి వద్ద అభిమానుల కోలాహలం చోటు చేసుకుంది. నియోజకవర్గంలోని గ్రామాల్లోంచే కాకుండా పట్టణం నుంచి భారీ ఎత్తున సత్కరించారు. సమాజిక కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. ఆయన్ను పూలాభిషేకం అన్నట్లు సత్కరించారు.

## పట్టణంలో ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకలు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ నరసింహమూర్తి ఆదేశాలతో సిఐలు వెంకటేశులు, గోపి,రవినాయక్‌లు సిబ్బందితో కలసి పట్టణం మొత్తం బందోబస్తు నిర్వహించారు. పోలీసులు నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని రోడ్లపైనకేకులు కోయడం, టపాకాయలు కాల్చడం వంటివి చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ముందస్తుగా హెచ్చరించారు. అయినా మద్యం మత్తులో మందుబాబులును గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. అర్బన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 35, టుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 7, రూరల్‌స్టేషన్ పరిధిలో 3, బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ పరిధిలో 2 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని డిఎస్పీ తెలిపారు.

## సమన్వయ లోపం: ట్రాఫిక్‌కు సంకటం

**సన్నిధివీధిలో పట్టించుకోని పోలీసులు , ఆలయంలో అవుట్‌పోస్టు పై ఇఓ అసంతృప్తి**

శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని సన్నిధికి వచ్చే భక్తుల సంఖ్య వందల నుంచి వేలకు పెరిగింది. రోజూ కనీసం 15వేలకు తగ్గకుండా భక్తులువస్తున్నారు. వారు కొందరు టూరిజం బస్సుల్లో మరి కొందరు కార్లలో వస్తుంటారు. రోజుకు కనీసం 2వేల కార్లు వస్తుంటాయి. వాటికి తగిన పార్కింగ్ లేదు. టూరిస్టుబస్సులు ఆలయాన్ని దాటుకొని బస్టాండుకు చేరాల్సి ఉంది. ఇక ఈ ఇరుకు మార్గంలోనే చుట్టుపక్కల గ్రామాలకు వెళ్ళు బస్సులు, ఆటోల పయనం సాగుతుంది.

***సెక్యూరిటిని లెక్క చేయరు: పోలీసులు పట్టించుకోరు!***

శ్రీకాళహస్తీశ్వరాలయం చుట్టూ సన్నిధి వీది ఉంది. ఆలయానికి వచ్చే కార్లు,ద్విచక్రవాహనాల పార్కింగ్‌తో గందరగోళంగా మారుతుంది. అయితే ఈ మార్గంలో నడిచే కార్లు, ఆటోల చోదకులు సెక్యూరిటి సిబ్బంది ఆదేశాలను ఖాతరు చేయటం లేదు. ఇక్కడ ఎపోలీసుల పర్యవేక్షణ అవసరం ఎంతైనా ఉంది. కానీ ఎందుకో పోలీసులు ఇక్కడ స్పందించటం లేదు. ఆలయానికి వందలమంది సెక్యూరిటి ఉన్నారు. కానీ గేట్ల వద్ద రోడ్ల మీద పర్యవేక్షణలో సెక్యూరిటి బలం చాలటం లేదు. ఆలయ ఆవరణలోని పరిపాలనా భవనాల సమీపంలో పోలీసు అవుట్ పోస్టు ఉంది. కానీ ఇక్కడ పని చేసే పోలీసులు ప్రోటోకాల్‌కే పరిమితం అవుతున్నారనే అసంతృప్తి ఇఓలో ఉంది. ఆలయంలో దళారులను పట్టాలని పలుమార్లు ఇక్కడి అవుట్ పోస్టు పోలీసులకు సూచించినా ఒక్కరిని కూడా పట్టుకోలేదని అధికారులకే ఫిర్యాదు చేసారు.

***జలవినాయకుని ఆలయం వద్ద నిఘా ఎందుకు పెట్టరు?***

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సంఖ్య కార్ల సంఖ్యను నిత్యం ట్రాఫిక్‌ను గమనిస్తున్న ఇఓ టి.బాపిరెడ్డి పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ వీధిలో జలవినాయకుని ఆలయం వద్ద పోలీసులు అవుట్‌పోస్టు ఏర్పాటు చేసుకొని నియంత్రించవచ్చు. ఇందుకు సదుపాయాలు దేవస్థానం కేటాయిస్తుంది.కానీ ఎందుకు స్పందించరని ఇఓ ప్రశ్నించుకుంటున్నారు.ఈ పోలీసులతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించటం సాధ్యమా? అని తన సిబ్బందితో సమాలోచనలు జరుపుకుంటున్నారు.ఆలయం పరిధిలోని ఔట్ పోస్టును కూడా రద్దు చేయాలనే యోచనలో ఇఓ పరిశీలిస్తున్నట్లు సమాచారం. సన్నిధివీధిలో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు భాగస్వాములు కావాలన్నది ఇఓ బాపిరెడ్డి యోచన:

## నూతన సంవత్సరంలో అందరికి శుభం జరగాలి

**-సివిల్ సప్లయ్ మాజీ చైర్మెన్ సైకం జయచంద్రారెడ్డి**

తిరుపతిరూరల్,జనవరి 01 ప్రభాతవార్త:



నూతన సంవత్సరంలో అందరికి శుభం జరగాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్య, అష్టఐశ్వర్యాలతో పాటు ఆర్థికంగా వర్ధిల్లాలని సివిల్ సప్లయ్ కార్పోరేషన్ మాజీ చైర్మెన్ సైకం జయచంద్రారెడ్డి ఆకాంక్షించారు.

బుధవారం నూతన సంవత్సరం 2025 పురస్కరించుకుని చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా సైకం అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు సైకం ఆశీర్వాదం తీసుకున్నారు. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక అభిమానికి శ్రీవారి క్యాలెండర్, డైరీని, శ్రీవారి ప్రసాదాన్ని సైకం జయచంద్రారెడ్డి అందజేసారు. ముఖ్యంగా గాంధిపురం గ్రామ పంచాయతి టిడిపి అధ్యక్షులు యనమల ధనరాయల్, చల్లా శ్రీనివాసులు, కలకడ క్రిష్ణయ్య, సాగర్, తిరుపతి జనసేన అధ్యక్షులు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పులివర్తి నానికి వేద పండితుల ఆశీర్వాదం

**- భారీ ఎత్తున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనం**

తిరుపతిరూరల్, జనవరి01 ప్రభాతవార్త:



నూతన సంవతర్సరం 2025 పురస్కరించుకుని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి నియోజకవర్గం వ్యాప్తంగా భారీ ఎత్తున అభిమానులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 7గంటల నుండి భారీగా జనం పార్టీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వచ్చిన పార్టీ అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు నిర్విరామంగా అల్పాహారం అందించారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షమం దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అపార పరిపాలన అనుభవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి, మోడల్ నియోజకవర్గం తీర్చిదిద్దుతానని తెలిపారు.

## జిల్లా అధికారులను కలిసి శుభాకాంక్షలు చెప్పిన యుటిఎఫ్ నాయకులు

**చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర యుటిఎఫ్ జివి రమ ణ ఆధ్వర్యంలో యుటిఎఫ్ నాయకులు జిల్లా అధికా రులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. యుటిఎఫ్ నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, జిల్లా ఖజానా సంచాలకులు రామ చంద్ర, అదనపు ఖజానా అధికారి హరినాధ్‌రెడ్డి, జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు, డిప్యూటీ సిఇఓ జుబేదా, ఎస్‌ఎస్‌ఎ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వెంకటరమణ, డిఇఓ కార్యాలయ ఎఓలు ఎం.వెంకటేశ్వరరావు, రంగస్వామిలు, ఎపిజిఎల్ఐ కార్యాలయ సూపరిటెండెంట్ వెంకటరెడ్డి తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సోమశేఖర్‌నాయుడు, మణిగండన్, పి.సుధాకర్‌రెడ్డి, రెడ్డప్పనాయుడు, ఎస్.రెహెనాబేగం, ఎస్పీ భాషా, డిఎ ఏకాంబరం, పార్థసారధి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పురాతన శాస్త్రాలను జ్ఞానానికి మూలాధారాలు

తిరుపతి విద్య జనవరి 1 ప్రభాత వార్త:



పురాతన,సాంప్రదాయ శాస్త్రాలను జ్ఞానానికి మూలాధారాలని వాటిపై విద్యార్థులు దృష్టి సారించాలని సంస్కృత వర్సిటీ వీసీ జిఎస్ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. వర్సిటీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి శాస్త్రీయ వకృత్వ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బుధవారం ఆయన ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకుల నైపుణ్యాన్ని వినియోగించుకుని జ్ఞాన సమూపార్జన ధ్యేయంగా విద్యను అభ్యసించాలని సూచించారు.జ్ఞాన సమూపార్జనతో విజయం దాసోహమవుతుందని తెలిపారు.పోటీలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు మార్చిలో ఢిల్లీ కేంద్రీయ సంస్కృత వర్సిటీ ఆధ్వర్యంలో హరిద్వార్లో జరిగే అఖిల భారత ఖిస్థాయి శాస్త్రీయ వకృత్వ పోటీలలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో కాంచీపురం చంద్రశేఖరేంద్ర సరస్వతి వీసీ ప్రొఫెసర్ వసంత కుమార్ మెహతా,డీన్ ప్రొఫెసర్ రజినీకాంత్ శుక్లా, కోర్డినేటర్ డాక్టర్ సీహెచ్ నాగరాజు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్ఏను సత్కరించిన ఎంపిపి

తొట్టంబేడు, జనవరి 1 ప్రభాతవార్త



తొట్టంబేడు ఎంపిపి ఉన్నంనిర్మల, మండల సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడులు మాజీ ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డిని నూతన సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా వైకాపా పార్టీ కార్యాలయంలో ఆయన్ను దుశ్శాలువపూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మండల వైకాపా సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్నదాతలు, ప్రజలు అందరు సంతోషంగా ఉండాలని మండల అభివృద్ధికి ఎంపిపిగా తన వంతు కృషిచేస్తానని ఎంపిపి ఉన్నం నిర్మల తెలిపారు. ఆయనతో పాటు మాజీ ఎంపిపి కోవిచంద్రయ్యనాయుడు,భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ తెదేపా అధ్యక్షుని ఘన సత్కారం

.శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త



పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు విజయకుమార్‌నాయుడును నూతన సంవత్సరం సందర్భంగా ఆయన అభిమానులు దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి అభినందించడంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రకాష్,గోపి పలువురు నాయకులు అభిమానులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విజయకుమార్‌నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఎంఎల్ఏ బొజ్జలవెంకట సుధీర్‌రెడ్డి చర్యలు చేపడుతున్నారని అలాగే పవిత్ర శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు మాస్టర్ ప్లాన్ కూడా త్వరలోనే అమలు చేయనున్నారని వచ్చే శివరాత్రిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు.

## సర్వప్రాణులకు ఆనందాన్ని ఇచ్చేది ఆగమశాస్త్రమే

తిరుపతి విద్య జనవరి 1 ప్రభాత వార్త:



సర్వ మానవాళికి అభ్యున్నతికి దోహదపడి, ఆనందాన్ని సమకూర్చేది ఆగమ శాస్త్రమని భగవద్దత్తమని ఆచార్య తట్టా విజయరాఘవాచార్యులు అన్నారు.బుధవారం జాతీయ సంస్కృత వర్సిటీలో గత ఏడు రోజులపాటు ఆన్లైన్లో జరిగిన పాంచరాత్రాగమ జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతీయ సదస్సు ద్వారా ఆగమశాస్త్రంలోని ఎన్నో విషయాలను పండితులు తెలియజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, డాక్టర్ పీటీజీ భరతశేఖరాచార్యులు, వేదాంతం విష్ణుభట్టాచార్యులు,రంగరామానుజాచార్యులు, బాబుస్వామి,శ్రీనివాసాచార్యులు,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృత వర్సిటీలో పలువురికి పదవులు

తిరుపతి విద్య, జనవరి 1 ప్రభాతవార్త:



జాతీయ సంస్కృత వర్సిటీ ఎగ్జిక్యూటీ కౌన్సిల్ మెంబర్ ఆగమ విభాగ అధ్యక్షులుగా పనిచేస్తున్న వేదాంతం విష్ణుభట్టాచార్యులను నియమిస్తూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే దూర విద్యా కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ చక్రవర్తి రంగనాథన్ను,సాహిత్య, సంస్కృతి విభాగం డీన్గా ప్రొఫెసర్ సత్యనారాయనాచార్యులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియమితులైన వారిని వీసీ,రిజిస్ట్రార్,అధ్యాపకులు అభినందించారు.

## ఘంటసాల విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు

తిరుపతి,జనవరి 1 ప్రభాతవార్త:



నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభాన.... నెలమొదటిన తిరుపతిలోని ఘంటసాల విగ్రహానికి బుధవారం ఉదయం రాయలసీమ రంగస్థలి కళాకారులు పాలాభిషేకం చేసి,విశేష పుష్పాంజలి ఘటించారు. అమరగాయకుడు,తెలుగువారి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఘంటసాల ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి కొనియాడారు. తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడని అన్నారు. భవానీనగర్‌కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజా, అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్పాపద్మనాభం, ఉపాధ్యాయుడు తిరుమలయ్య, ఆదిస్వామి తదితరులు పుష్పాంజలిఘటించారు. ఘంటసాల అభిమానులు ఆదిగురుస్వామి, ఉదయభాస్కర్‌రెడ్డిని సన్మానించారు.

## నూతన సంవత్సరం ఆరంభాన రామనామ జపం

తిరుపతి,జనవరి 1 ప్రభాతవార్త:



2025 ఆంగ్లనూతన సంవత్సరం పురస్కరించుకుని బుధ వారం ఉదయం నాలుగుగంటల సమయం పెద్దకాపువీధిలోని రామమందిరంలో భజనలు జరిగాయి. నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని కోరారు. రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో భజనలతో భక్తిని చాటారు. భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

# తిరుపతి డివిజన్

## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి



శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాష్ట్ర హైకోర్టు జడ్జి కిర్మణ్‌మయి మదవా కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఘనస్వాగతం పలికారు. వేదపండితుల వేద మంత్రాలతో మేళ తాళాలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితుడు పోరోహితులు వేదగిరి స్వామి ఆశీర్వదించారు. కాగా డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.ఏర్పాట్లను ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ సిఎస్‌ఓ నాగభూషణం యాదవ్, శ్రీకాళహస్తి 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీనివాస్‌నాయక్,,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ,ఆలయ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం పర్యవేక్షించారు.

## లోబావిలో వాకర్ అసోసియేషన్ సంవత్సరాది వేడుకలు

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన వాకర్స్ అసోసియేషన్ సారధ్యంలో బుధవారం వేకువ జామున భరద్వాజ తీర్థంలో న్యాయవాది చలమయ్య సారధ్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఇక్కడ ప్రతి రోజూ వందలాది మంది వేకువ జాము 4గంటల నుంచే వాకింగ్ చేస్తుంటారు. బుధవారం ఆంగ్ల సంవత్సరాది నాడు చక్కగా ఏర్పాటు చేసారు. వాకర్లు వారి ఏడాది పాటు తీపి గుర్తులను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గాజుల సత్యనారాయణ,మణిఅండ్ రవి,పోలసామి స్వర్ణమూర్తి, సురేష్, నారాయణ, శివప్రసాద్,గుర్రప్పశెట్టి, లోకనాథంరెడ్డి,బిజె ప్రసాద్,రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మెన్ ముత్యాల పార్థ సారధి, కృష్ణ,గోపి,బాబు,తదితరుల సారధ్యంలో ఆంగ్ల సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## జగనన్న కాలనీలో ఇళ్ళ మెటీరియల్: గ్రామాల్లో విద్యుత్ మోటార్లు చోరి

**పోలీసులకు ఫిర్యాదు చేసిన హౌసింగ్ ఎఇఇ**

శ్రీకాళహస్తిరూరల్,జనవరి 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలో స్టార్టర్లు, జగనన్న కాలనీలోని ఇళ్ళలో మెటీరియల్‌ను దొంగలు దోచుకుపోతున్నారు.ఈ మేరకు బుధవారం హౌసింగ్ ఎఇఇ రమ ణయ్య పోలీసులకు ఫిర్యాదు చేసారు.శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం గ్రామంలో రైతు శ్రీనివాసులు పంట పొలాల్లో మూడు స్టార్టర్లు చోరి తీసుకెళ్ళినట్లు రైతు వాపోతున్నారు. వ్యవసాయ కాలంలో విద్యుత్ మోటార్లు చోరీ జరిగితే పంటలు ఎలా పండించాలని వాపోతున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.కాగా శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరుకు సమీపంలోని జగనన్న కాలనీలో పట్టపగలు చోరీలు జరుగుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులందాయి.బుధవారం ఉదయం ముగ్గురు వ్యక్తులు కిటికీలు పగులగొట్టి గ్రిల్స్‌ను బైక్ మీద తీసుకెళ్లుండగా ఎదరుగా వస్తున్న కాంట్రాక్టర్ ప్రశ్నించటంతో ఎదురుదాడికి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.ఓ దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.ఆ దొంగ అందించిన సమాచారం మేరకు మోటార్‌సైకిళ్ల నెంబర్ల ఆధారంగామరో ఇద్దరిని కూడా పోలీసులు గుర్తించి పట్టుకున్నట్లు తెలిసింది.వ్యవసాయకాలం రైతులకు సంబంధించిన స్టార్టర్లు,మోటార్ల మీద దొంగలు కన్నేసినట్లు సమాచారం.

## ఊరందూరులో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

**బృందమ్మను సత్కరించిన జనం**

శ్రీకాళహస్తిరూరల్,జనవరి 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో బుధవారం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా కొత్తదనం చోటు చేసుకుంది. ఉదయం నుంచి గ్రామానికి వివిధ వర్గాల ప్రజలు, గ్రామీణ ప్రజలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు,వివిధ సంఘాల నాయకులు ఊరందూరు చేరుకున్నారు. ఐదేళ్ళ పాటు వెల వెల బోయిన శాసనసభ్యుని ఇంటి వద్ద కళ వచ్చింది. అయితే అంగ్ల సంవత్సరాది సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అందుబాటులో లేకపోయినందువల్ల ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ స్వాగతం పలికారు.మహిళా సంఘాల మహిళలు భారీ ఎత్తున బృందమ్మను సత్కరించారు.కాగా కేక్ ఏర్పాటు చేసి కట్ చేయించారు. మిఠాయిలు పంచుకున్నారు.శ్రీకాళహస్తి మండలం, టౌన్‌కు చెందిన డ్వాక్రా మహిళా సంఘాలు ఆమెను సత్కరించారు. దుశ్శాలువలతో ముంచెత్తారు.కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వీపర్లుగా పని చేస్తున్న మహిళలు బృందమ్మను కలసి సత్కరించి తమ సమస్యలను మొరబెట్టుకున్నారు. కాగా పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు,ప్రకాష్,కంఠా రమేష్ సారధ్యంలో బృందమ్మను సత్కరించారు. ఎస్‌సి సెల్ సభ్యుడు సుబ్బయ్య,మాజీ టౌన్‌బ్యాంక్ చైర్మెన్ డివి నారాయణ, మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి పిఆర్‌ఓలు బాలాజి, నవీన్ తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కోలా ఆనంద్‌ను సన్మానాలతో ముంచెత్తారు

శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ ను కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఉదయం నుంచి ఆయన ఇంటి వద్ద కూటమి సభ్యుల సంబరాలు చోటు చేసుకున్నాయి. వచ్చిన వారికి అతిధి సత్కారంను చక్కగా ఏర్పాటు చేసారు. గజమాలతో మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి సారధ్యంలో వారి మిత్ర బృందం కలసి సత్కరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ స్వామి వారి శేష వస్త్రాన్ని అందించారు. ఉదయం నుంచి కోలా ఆనంద్ ఇంటి వద్ద సంబరాలు చోటు చేసుకుంది. కార్యక్రమాల్లో బిజెపికి చెందిన కొండేటి గోపాల్, ఎస్‌వి రమణ, గరికపాటి రమేష్‌బాబు, హరీష్‌రెడ్డి, వేడం కృష్ణయ్య, తిరుమల శెట్టి నరేష్, పూజారి ప్రేమ్‌కుమార్‌రెడ్డి, బాగిర్తి వెంకటేష్‌ల సారధ్యంలో ఏర్పాట్లు చేసారు.

## మెరుగైన ప్రజారంజక పాలన బొజ్జల కుటుంబానికే సాధ్యం

**బిసి నాయకుడు**

శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిజాయితి, నీతివంత మైన పరిపాలన అందించటం ఒక్క బొజ్జల కుటుంబానికే సాధ్యమని తెలుగుదేశం రాష్ట్ర బిసి నాయకుడు డాక్టర్ యం.ఉమేష్‌రావు అన్నారు. బుధవారం డాక్టర్ ఉమేష్‌రావు ఆయన సతీమణి, మాజీ కౌన్సిలర్ నివేదిత మోరే మాజీ మంత్రి సతీమణి బొజ్జల బృందమ్మను కలసి ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో క్రియాశీలక రాజకీయాలు నిర్వహిస్తూ ప్రజల సంక్షేమం,సామాజికాభివృద్ధికి జీవం పోసారన్నారు.వారి హయాంలోని కౌన్సిల్‌లో పట్టణం దిశదెశలా అభివృద్ధి చెందిందన్నారు. ఈ సందర్భంగా బృందమ్మను సత్కరించారు. వారితో పాటు వారి పిల్లలు రేణుశ్రీ,సరస్వతిలను బృందమ్మ ఆశీర్వదించారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

తిరుపతి విద్య, జనవరి 1 ప్రభాత వార్త:



క్రాక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్లు అందించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా)తో భాగస్వామ్యం చేసుకుంది.క్రాక్ అకాడమీ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగమైన ఈ కార్యక్రమం, ఈ ప్రాంతం నుండి విద్యా ప్రతిభను గుర్తించడం, పెంపొందించడం లక్ష్యంగా భావించింది.200 పాఠశాలలో,25 వేల మంది పైగా విద్యార్థులు ఈ పోటీలకు హాజరు కాగా, సుమారు వంద మంది విద్యార్థులు స్కాలర్షిప్లకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా క్రాక్ అకాడమీ సీఈవో నీరజ్ కన్సల్ మాట్లాడుతూ ఈ పరివర్త నాత్మక కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చేతులు కలపడం తమకు చాలా ఆనందంగా వుందన్నారు.క్రాక్ అకాడమీ వద్ద, విద్యార్థులకు సమాన అవకాశాలను అందించాలని తాము దృఢంగా విశ్వసిస్తున్నామని,ఈ మెగా టెస్ట్ ద్వారా,తాము యువత సామర్థ్యాన్ని గుర్తించి,వారి కలలను సాధించడానికి అవసరమైన వనరులతో వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా సాగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు



వెంకటగిరి, జనవరి 1 ప్రభాతవార్త : నూతన ఆంగ్ల సంవత్సర సందర్భంగా వెంకటగిరి పట్టణంలోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణకమ్మ వీధిలోని హరిహర క్షేత్రంలో వెలసి ఉన్న వెంకటేశ్వర స్వామి, పోలేరమ్మ ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండి ఆలయాల్లో భక్తులు కిట కిట లాడారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించారు. వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ ఆలయంలో భక్తులు పోటేశారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఘనంగా నూతన సంవత్సర సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గూడూరు డివిజన్

## సీనియర్ సిటిజన్స్‌కు అధిక వడ్డీ



వెంకటగిరి, జనవరి 1 ప్రభాతవార్త : సీనియర్ సిటిజన్స్ కు అధిక వడ్డీ ఇస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ మేనేజర్ మల్లికా భ్రమరాంబ తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ఎస్బిఐ మేనేజర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపి క్యాలెండరు అందజేశారు. విశ్రాంత ఉద్యోగులు బ్యాంకులో డిపాజిట్ చేస్తే అధిక వడ్డీ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు చంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నాగలి బహూకరించిన నాయకులు



బాలాయపల్లి, జనవరి 1 ప్రభాతవార్త : ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా బాలాయపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను కలిసి గజమాలతో సత్కరించారు. రైతు కుటుంబం నుంచి ఎమ్మెల్యే వచ్చినందున ఆయనకు నాగలిని బహూకరించారు. భారీ కేకును ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. మండల నాయకులు దాసరి రాజగోపాల్‌నాయుడు, దాసరి ప్రభాకర్ నాయుడు, సిసి నాయుడు, రాయ్ మస్తాన్‌నాయుడు, సత్య నాయుడు, నరసింహులు నాయుడు తదితరులు ఎమ్మెల్యేలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకి స్వీట్లు కేకులు తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



గూడూరు, జనవరి 1 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్‌కి నియోజకవర్గం లోని నాయకులు అధికారులు అభిమానులు భారీ కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కువ మొత్తంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు ఎమ్మెల్యే ఇవ్వడం జరిగింది వాటిని పేద విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా చిల్లకూరు గ్రామంలోని పరముఖ పారిశ్రామికవేత్త తానంకి నానాజీ నివాసంలో కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సూళ్లూరుపేట పట్టణంలో ఉన్న నాలుగు నియోజకవర్గాలకు దిక్సూచి నటువంటి తమకు పారిశ్రామిక కొండేపాటి గంగాప్రసాద్ నివాసంలో నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన అధికారులు నాయకులు పెద్ద తర పాల్గొని సెలవు పూలమాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సాయం త్రం దేవాదాయశాఖమంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డిని, బీద రవిచంద్రలను శాసనసభ్యులు సునీల్ కుమార్ కలిసి సాలువ పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నాయుడుపేట, జనవరి 1 ప్రభాతవార్త : సూళూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీకి పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని నియోజకవర్గంలోని తెదేపా నాయకులు,కార్యకర్తలు నాయుడుపేటలోని నెలవల నివాసానికి చేరుకొని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యంకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి అభిమానం చాటుకున్నారు. అదేవిధంగా మాజీ వ్యవసాయ మార్కెటింట్ చేర్మేన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే విజయశ్రీను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట తెదేపా మండలపార్టీ నాయకులు సన్నారెడ్డి చంద్రరెడ్డి, పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## టిడిపి బలోపేతానికి కృషి : ఎంపిటిసి



పుత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మండలంలోని పరమేశ్వరమంగళం ఎంపిటిసి నారా శ్రీజ బాలాజీనాయుడు దంపతులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబును గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో నగరి నియోజకవర్గంలో విజయ్‌బాబు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇ.రవినాయుడు, దాసరి విజయ్‌చౌదరి, కుమార్‌రెడ్డి, శేఖర్‌నాయుడు, పోతుగుంట రాజేష్, శేఖర్‌రెడ్డి, విజయ్‌శేఖర్‌నాయుడు, సెంగునాథన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనోత్సాహం.. మిన్నంటిన సంబరం



కోట, జనవరి 1 ప్రభాతవార్త : కొత్త సంవత్స రంలోకి అడుగిడిన క్షణాల్లో నూతనోత్సాహంతో యువత ఆస్వాదించారు. మంగళవారం రాత్రి సంబరాలు మిన్నంటాయి. ఆనందోత్సాహాల నడుమ కొత్త ఏడాది 2025కు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి స్వాగతం పలికారు. మైమరపించేలా సాగిన న్యూ ఇయర్ పార్టీలో అంతా కలిసి సందడి చేస్తూ ఉర్రూత లూగించే ప్రదర్శనలు తిలకించారు. ఉల్లాసభరిత వాతావరణంలో ఉత్సాహం నింపే బీట్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ కౌంట్‌డౌన్ క్షణాలను మధురానుభూతిగా మలుచుకున్నారు. కోటలోని తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డిని పలువురు కార్యకర్తలు, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదే క్రమంలో జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్‌అహ్మద్‌కు బొకేలు, పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ యువనేత నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డికి వైసీపీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. క్రిందిస్థాయిలో పనిచేసే ఉద్యోగులు ఎన్‌బికెఆర్ డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జయజయరావుకు క్రిందిస్థాయి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## తడలో నూతన సంవత్సర వేడుకలు



తడ, జనవరి 1 ప్రభాతవార్త : తడ మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు కోలాహలంతో జరిగాయి. తడకండ్రిగలోని చల్లాతమ్మ ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. తడ, తడకండ్రిగ పంచాయతీలతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ ఆలయానికి అమ్మణ్ణి దర్శనం కోసం తరలివచ్చారు. స్థానిక సాయిబాబా మందిరం, భువనేశ్వరస్వామి ఆలయం, చినమాంబట్టులోని కాశీవిశ్వేశ్వర ఆలయం, వాటంబేడులోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర ఆలయాల్లోనూ భక్తులు ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరిపారు. పన్నంగాడులో ఉన్న ప్రసన్నాంజ నేయస్వామి ఆలయంలో తెలుగు, తమిళ భక్తులు పూజలు నిర్వహించారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పలకరించుకున్నారు.

## ప్రజాసేవకే జీవితం అంకితం: ఎమ్మెల్యే



వెంకటగిరి, జనవరి 1 ప్రభాతవార్త : ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కార్యకర్తలు నాయకులకు తెలిపారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అందజేసి సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు కేకులు తీసుకొచ్చి ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. ఎమ్మెల్యే రామకృష్ణను బాలయ పల్లె, సైదాపురం మండలం నాయకులు సత్కరించారు. వారి కేకులు తీసుకొచ్చి ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజగోపాల్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, సీసీ నాయుడు, రాయి మస్తాన్‌నాయుడు, రాయి సత్యంనాయుడు, ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, పోలంరెడ్డి కోటేశ్వర్‌రెడ్డి, గంగాధర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా : చైర్‌పర్సన్



వెంకటగిరి, జనవరి 1 ప్రభాతవార్త : అందరి సహాయ సహకారాలతో నూతన సంవత్సరంలో మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో నడిపిస్తానని చైర్పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా చైర్పర్సన్ భానుప్రియ పద్మశాలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర రావులను నాయకులు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కౌన్సిలర్లు పెద్దల సహాయ సహకారాలతో మున్సిపాలిటీలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. పలువురు అధికారులు ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బాలాయపల్లి, జనవరి 1ప్రభాతవార్త : 2025 జనవరి నెల నూతన సంవత్సరం కావడంతో శ్రీ కోదండ రామస్వామి, సుబ్రమణ్యం గ్రామంలోని శ్రీవల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణేశ్వర స్వామి దేవాలయాలలో అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని, కొబ్బరికాయలు కొట్టి భక్తులు మొక్కు తీర్చుకున్నారు.

## కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేసిన సిపిఎం



గూడూరు, జనవరి 1 ప్రభాతవార్త : గూడూరులో సి.పి.ఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రతి కుటుంబానికి తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజల జీవితాలు మరింత మెరుగు పడాలని ఆకాంక్ష నెరవేరే దిశగా సిపిఐ(ఎం) యావత్తు శక్తి వంచన లేకుండా పాటు పడుతూ ఉందన్నారు. ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి, ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించు కోవడానికి, రాష్ట్రానికి ఉన్న హక్కులను సాధించుకోవడానికి, మనమంతా సమైక్యంగా పాటుపడదాం అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సీనియర్ నాయకులు టి.వెంకటరామిరెడ్డి, బి.వి.రమణయ్య,యస్.సురేష్, అడపాల ప్రసాద్, ముత్యాలయ్య, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'సూర్య'ఘర్ పథకానికి సిఎం 'చంద్ర'న్న చేయూత

**- కుప్పంలో ఇళ్లపై ఇక 'సౌర విద్యుత్ ' వెలుగులు .. 1000కోట్లతో పైలట్ ప్రాజెక్ట్ !!**

**- లబ్దిదారుల తరపున నలబై శాతం భరించనున్న ప్రభుత్వం !!**

కుప్పం, జనవరి 1 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో మున్ముందు సౌర విద్యుత్ వెలుగులు వెలగనున్నాయి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకానికి రాష్ట్ర ంలో కుప్పం నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన విషయం విదితమే. ఈ పథకం అమలులో భాగంగా కుప్పంలో ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ కనెక్షన్లు, సౌర విద్యుత్ పలకలు అందించాలని నిర్ణయించారు. మిగులు సౌర విద్యుత్‌ను మరలా ప్రభుత్వమే కొనేలా సైతం చర్యలు చేపడతారు. ఈ ప్రాజెక్టును సుమారు 1000కోట్ల రూపాయలతో అమలు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ నిధుల్లో అరవై శాతం ప్రభుత్వాలు భరించాల్సి ఉండగా నలభై శాతం వినియోగదారుడు భరించాల్సి ఉంది. అయితే తన సొంత నియోజకవర్గం అయిన కుప్పంలో వినియోగదారుడు చెల్లించాల్సిన నలభై శాతం వాటాను సైతం సిఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరపున భరించనున్నారు. ఈ మేరకు సిఎం చంద్రబాబు తన కుప్పం పర్యటనలో ప్రకటన చేయనున్నారు.

**55వేల గృహాలకు సౌర విద్యుత్ :**

కుప్పం నియోజకవర్గంలో 77వేల దాకా నివాస గృహాలకు కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో) ఇదివరకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిఉంది. వీటిలో ఒకే కుటుంబీకులు వేర్వేరుగా ఉండడం, లేక ప్రజలు ఇళ్లల్లో లేకపోవడం వంటి కారణాలతో 55వేల గృహాలకు సౌర విద్యుత కనెక్షన్లు అందించాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. ఈ మేరకు రెస్కో అధికారులు ఇదివరకే సర్వేను సైతం పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇళ్ల నివాస పైకప్పుల విస్తీర్ణం ఆధార ంగా లబ్దిదారులకు ప్రభుత్వం సౌర విద్యుత్ పలకలు సరఫరా చేస్తుంది. వీటితో పాటు కుప్పం నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు సైతం విడతల వారీగా సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. జనవరి నెలలో కుప్పంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూర్యఘర్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం.

## కొత్త ఆలోచనలతో ముందడుగు : కలెక్టర్

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అధికారులు కొత్త ఆలోచనలతో పాలనలో ముందడుగు వేసి నూతన సంవత్సరంలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ద వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, జడ్పీ సిఇఒ రవికుమార్ నాయుడు, డ్వామా పిడి రవికుమార్, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, హౌసింగ్ పిడి పద్మనాభం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధారాణి, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ నరసింహ ప్రసాద్, జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మీ, జిల్లా వెనుకబడిన సంక్షేమశాఖ అధికారి రబ్బానీభాషా తదితరులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సకలాభీష్ట సిద్ధిరస్తు!

**-రాష్ట్ర గవర్నర్,సిఎంలకు టిటిడి వేదాశీర్వచనం**



తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి: నూతన ఆంగ్లసంవత్సరంలో అంతా శుభాలు కలగాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ టిటిడి వేదపండితులు రాష్ట్రగవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్, సిఎం చంద్రబాబునాయుడును ఆశీర్వదించారు. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా బుధవారం ఉదయం టిటిడి ఈఓ జె.శ్యామలరావు, ప్రధాన ఆలయ అర్చకుడు కిరణ్‌దీక్షితులు, వేదపండితులు ఉండవల్లి, అమరావతిలోని సిఎం చంద్రబాబునాయుడు నివాసంలో,గవర్నర్‌ను రాజ్‌భవన్‌లో కలసి వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్నప్రసాద భవనంలో యుబిఐ కియోస్క్‌యంత్రం



తిరుమల,జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి అన్నప్రసాదం విభాగానికి దాతలు , సామాన్యభక్తులు తమ విరాళాలను 1రూపాయి నుండి లక్షరూపాయల లోపు అందించేందుకు వీలుగా అన్నప్రసాదం భవనంలో కియోస్క్‌యంత్రం ఏర్పాటైంది. బుధవారం ఉదయం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందజేసిన కియోస్క్ యంత్రాన్ని టిటిడి అదనపు ఈఓచిరుమామిళ్ల వెంకయ్యచౌదరి ప్రారంభించారు.

## భవిష్యత్తు కాంగ్రెస్‌పార్టీదే

**-పార్టీకోసం రాష్ట్రంలో గట్టిగా పనిచేయండి -తెలంగాణా ఉపముఖ్యమంత్రి భట్టి**



తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి: కేంద్రం,పలు రాష్ట్రాల్లో భవిష్యత్తులో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను కోరుకుంటున్నారని, ఇది సాకారం కానుందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్ర మార్క జోస్యం చెప్పారు. తిరుపతి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా అందరూ కలిసి పనిచేయాలని, పార్టీకోసం చేస్తున్న కృషిని తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబును అభినందించారు. నూతన సంవత్సరం ఆరంభాన తిరుమలేశుని దర్శించుకున్న విక్రమార్కను తిరుమలలో నగరకాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు మర్యాద పూర్వకంగా కలిశాడు. అభినందనలు తెలిపి దుశ్శాలువ సత్కరించారు.

# సంవవత్సరాదికి కాణిపాకంలో పోటెత్తిన భక్తులు



ఆలయ క్యూలైన్లు నిండిపోవడంతో ఆలయ వెలుపల కికి్కరిస్తున్న భక్తులు



భక్తులకు ఉచిత ప్రసాదంను ప్రారంభిస్తున్న ఈఓ పెంచల కిషోర్

కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాది సందర్భంగా విఘ్ననాయకుడైన గణనాధుని దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అశేష భక్తజనంతో బుధవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయం పోటెత్తింది. నూతన సంవత్సరాది రోజున విఘ్ననాధుడైన గణనాధుని దర్శించుకుంటే సంవత్సరం అంతా శుభాలే జరుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీనితో స్వామివారి దర్శనార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి కూడా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీనితో కాణిపాకం ఆలయం, పరిసరాలన్ని భక్తజన సందోహంతో కిక్కిరిసింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఆదేశాలతో ప్రత్యేక అలంకరణ, ఏర్పాట్లు లేకుండానే కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం నూతన సంవత్సరాదికి సన్నదమైనప్పటికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అయితే ఆలయంలో బుధవారం అర్ధరాత్రి అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని చందనం, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించిన అనంతరం వేకువజామున 4 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తుల రద్దీతో పోటెత్తింది. స్వామి దర్శనం కోసం తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని నిండిపోయాయి.అయినప్పటికి ఆలయంలో కూలైన్లన్ని నిండిపోవడంతో 100 శీఘ్రదర్శనం, 150 రూపాయలు అతి శీఘ్ర దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నూతన సంవత్సరాది సందర్భంగా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టనప్పటికి ప్రతి ఏటా వలె ఆలయ దర్శనానికి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని పోలీసులు ఆలయ పరిసరాల్లోకి ద్విచక్ర వాహనాలను కూడా అనుమతించకుండా ఆలయ నలువైపులా మొబైల్ బారేడ్లు ఏర్పాటు చేసి అన్ని రకాల వాహనాలను పూర్తిగా నియంత్రించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వాహన పార్కింగ్‌కు తరలించారు. అలాగే భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు, స్థానిక ఎస్సై ధరణీధరల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**నిరాంతరాయంగా నిత్యాన్నదానం:**

నూతన సంవత్సరాది సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆధ ర్వ్యంలో ఉదయం నుండి రాత్రి వరకు నిత్యాన్నదాన భవన్‌లో ఉచితంగా అన్నప్రదాద వితరణ గావించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఉదయం నుండి రాత్రి వరకు అన్న ప్రసాద వితరణ గావించారు. అలాగే ఆలయంలో కూల్యైన్లలో వేచివున్న భక్తులకు దేవస్థానం తరపున బాదంపాలు, బిస్కెట్‌లను పంపిణీ చేశారు. అలాగే పలువురు దాతలు ఆలయం వెలుపల ఉచిత ప్రసాదం పంపిణీ చేయగా దేవస్థానం తరపున పులిహోర ప్రసాదాలను అందజేశారు.

## మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



తిరుపతి కార్పొరేషన్, జనవరి 1 ప్రభాతవార్త : తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషకు బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్ నందు జరిగిన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నగర ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం మీకు మంచిని తీసుకొని రావాలని, సంతోషం,శాంతి, అదృష్టం, ప్రతి ఇంట సుఖ సంతోషాలు చేకూరుతాయని కోరుకుంటున్నానని మేయర్ శిరీష తెలిపారు.